క్లుప్తంగా

బోటింగ్ ఏర్పాటు కోసం పరిశీలన



ధర్పల్లి: మండల కేంద్రంలోని మినీ ట్యాంక్ బండ్, రామడుగు ప్రాజెక్టు వద్ద బోటింగ్ ఏర్పాటు కోసం టూరిజం జనరల్ మేనేజర్ మహమ్మద్ ఇబ్రహీం, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ బాలకృష్ణ సోమవారం పరిశీలించారు. ఆహ్లాదకరంగా ఉన్న ఈ ప్రాంతాల్లో పర్యాటకుల కోసం బోటింగ్ ఏర్పాటుకు కృషి చేస్తామని టూరిజం అధికారులు పేర్కొన్నారు. ఎంపీపీ సారిక, ఎంపీడీవో లక్ష్మణ్, నాయకులు హనుమంతురెడ్డి, శ్రీనివాస్‌నాయక్ ఉన్నారు.

బీబీసీ స్కూల్‌పై చర్యలు తీసుకోవాలి

నిజామాబాద్‌అర్బన్: నగరంలోని బీబీసీ స్కూల్‌పై చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ నగర అధ్యక్షుడు సుధాకర్ ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఆయన మాట్లాడుతూ దళిత బాలికను మూడు గంటల పాటు తన వాహనంలో ఎక్కించుకొని తిప్పిన పాఠశాల చైర్మన్‌పై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు.

అభివృద్ధి పనులకు నిధులు



సిరికొండ: మండలంలోని హుస్సేన్‌నగర్‌లో పోట్ల గుట్టపై నిర్మిస్తున్న వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద వివిధ పనులకు ఎంపీపీ మాలావత్ సంగీతరాజేందర్ నిధులు మంజూరు చేశారు. హైమాస్ట్ లైటు ఏర్పాటుకు, బోరులో మోటారుకు నిధులు మంజూరు చేసి ఆ పత్రాలను గ్రామస్తులకు సోమవారం అందచేశారు. ఎంపీటీసీ గోవర్ధన్, సర్పంచ్ లక్ష్మి, ఉపసర్పంచ్ దేవేందర్‌రెడ్డి, తీనేటి నర్సారెడ్డి, రాజేందర్, జీవన్, గంగారెడ్డి పాల్గొన్నారు.

'అధికారపక్ష నేతలు తీరు మార్చుకోవాలి'



నిజామాబాద్‌నాగారం: మేరు కులస్తుల మనోభావాలను దెబ్బతీస్తున్న అధికార పక్ష నేతలు తీరు మార్చుకోవాలని జిల్లా మేరు సంఘం అధ్యక్షుడు సోమ హన్మంతరావు అన్నారు. సోమవారం ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు. బీఆర్‌ఎస్ నాయకులు పలు వేదికలు, బహిరంగ సభల్లో సూది దారం సామెతను మేరు కులస్తులను ఆపాదిస్తూ, మేరు కులస్తుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతిస్తున్నారన్నారు. తాము కూడా బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి మద్దతుగా ఉన్నామని తమ కులాన్ని ఉదాహరిస్తూ విపక్షాలను విమర్శించడం సరికాదన్నారు. పోల్కం గంగకిషన్, కొట్టూరు చంద్రకాంత్, వివిధ తర్గాల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు, జీపీ భవనానికి భూమిపూజ



మోపాల్: మండలంలోని తాడెంలో రూ.25లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్లు, కులాస్‌పూర్ తండాలో గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి సోమవారం భూమిపూజ చేశారు. సర్పంచులు లతా భూషణ్, శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ బీఆర్‌ఎస్ పాలనలో గ్రామాలు అభివృద్ధిపథంలో దూసుకెళ్తున్నాయన్నారు. కన్నీరాం, నరేష్ నాయక్, ముత్యం,బాలునాయక్ పాల్గొన్నారు.

చంద్రశేఖర్‌కు సాహితీ చక్రవర్తి అవార్డు



నిజామాబాద్‌సిటీ: విశ్రాంత ఉపాధ్యాయులు, తెలుగు వెలుగు సమాఖ్య ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌కు విజయవాడలోని మానస సాహిత్య సాంస్కృతిక సమాఖ్య వారు సాహితీ చక్రవర్తి పురస్కారాన్ని అందజేశారు. విజయవాడలో జరిగిన కార్యక్రమంలో ఆదివారం ఆయన అవార్డు అందుకున్నారు. సమాఖ్య అధ్యక్షుడు బ్రహ్మానందరావు, ప్రముఖ వైద్యుడు సమరం పాల్గొన్నారు.

కనీస వేతనాలు అమలు చేయాలి



కలెక్టరేట్ వద్ద రోడ్డుపై బైఠాయించిన ఎస్ఎస్ఏ ఉద్యోగులు



కలెక్టరేట్‌కు ర్యాలీగా వస్తున్న ఔట్ సోర్సింగ్ కార్మికులు

సుభాష్‌నగర్: రాష్ట్రంలో సమగ్ర శిక్ష ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేయాలని, కనీస వేతన స్కేలు అమలు చేయాలని తెలంగాణ సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు డి దిలీప్, కె రాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా నలుమూలల నుంచి జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యోగులు కలెక్టరేట్‌కు తరలివచ్చారు. కంఠేశ్వర్ బైపాస్ నుంచి ర్యాలీగా వస్తుండగా జీజీ కళాశాల మైదానం వద్ద పోలీసులు అడ్డుకున్నారు. దీంతో వారు అక్కడే బైఠాయించి నిరసన తెలిపారు. వారు మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా సమగ్ర శిక్షలో క్లస్టర్ రీసోర్స్ పర్సన్, ఎంఐఎస్ కో ఆర్డినేటర్లు, డీఈఓ ఆపరేటర్లు, మెసెంజర్లు, పార్ట్ టైం ఇన్‌స్ట్రక్టర్లు, తదితర హోదాల్లో 15 ఏళ్లుగా విధులు నిర్వహిస్తున్నామన్నారు. మొత్తం 700 మంది వరకు ఉంటామన్నారు. తాము రోస్టర్, మెరిట్, రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఆధారంగా ఎంపికై ఉద్యోగ భద్రతకు అర్హత కలిగి ఉన్నామని తెలిపారు. విద్యాశాఖ నియామకాల్లో 30శాతం వెయిటేజీ కల్పించాలని, ప్రమాదవశాత్తు మరణించిన ఉద్యోగి కుటుంబానికి రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఉద్యోగులు గంగమణి, స్వప్న, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఔట్‌సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

నిజామాబాద్, ఆర్మూర్, తదితర మున్సిపాలిటీల్లో పని చేస్తున్న ఔట్‌సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని బీఎల్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు దండి వెంకట్ డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం కలెక్టరేట్‌కు ర్యాలీగా వస్తుండగా, పోలీసులు అడ్డుకున్నారు. ఈదశలో కొంత వాగ్వాదం నెలకొంది. అనంతరం ప్రజావాణిలో కలెక్టర్‌కు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలో పలు కార్పొరేషన్లలో కార్మికులకు కనీస వేతనం రూ.19,500 చెల్లిస్తున్నారని, నిజామాబాద్‌లో ఎందుకు అమల్జేయడం లేదని ప్రశ్నించారు. సిద్ధిరాములు, సబ్బని లత, కె మధు, రాజేందర్, గంగాశంకర్, నవీన్, ఎల్లం, రాహుల్, హరీష్, ఆశాబాయి, శ్రీను, రాజన్న, రాజ గంగారాం పాల్గొన్నారు.

104 ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని..

ఖలీల్‌వాడి: 104 కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని సీఐటీయు ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్‌కు వినతపత్రం అందించారు. పనిభారంతో ఇబ్బందులు పడుతున్న తమకు కనీస వేతనాలు అమలు చేయాలని కోరారు. రమేష్ బాబు, రాజేష్, సురేష్, భూమేష్, గంగాధర్, కవిత పాల్గొన్నారు.

విద్యుత్ బిల్లులకు వ్యతిరేకంగా పోరాడాలి



అమరవీరులకు నివాళులర్పిస్తున్న నాయకులు

ఖలీల్‌వాడి: విద్యుత్ పోరాట అమరవీరుల స్ఫూర్తితో కేంద్ర విద్యుత్ బిల్లుకు వ్యతిరేకంగా పోరాడాలని సీపీఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు అన్నారు. సోమవారం పార్టీ కార్యాలయంలో విద్యుత్ అమరవీరుల సంస్మరణ సభలో విద్యుత్ అమరులకు నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం విద్యుత్ వ్యవస్థను తన గుప్పిట్లోకి తెచ్చుకోవటానికి బిల్లు తెచ్చిందన్నారు. కార్యక్రమంలో పెద్ద వెంకటరాములు, నూర్జహాన్, మల్యాల గోవర్ధన్, సుజాత, కృష్ణ కటారి, రాములు, భాస్కర్ పాల్గొన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు బుద్ధి చెప్పాలి

మోపాల్: ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా జిల్లా నాయకులు చంద్రపు సాయాగౌడ్, మండల కార్యదర్శి గంగమల్లు పేర్కొన్నారు. విద్యుత్ ఉద్యమంలో అమరులైన వారికి సోమవారం మండల కేంద్రంలో నివాళులు అర్పించారు. టీడీపీ హయాంలో విద్యుత్ ఛార్జీల పెంపును నిరసిస్తూ చేపట్టిన ఉద్యమంలో విష్ణువర్ధన్, బాల స్వామి, రామకృష్ణ అమరులయ్యారని తెలిపారు. నాయకులు మంగల్‌పాట్ నారాయణ, దప్పు గంగారాం, సాయిబాబా, గంగారెడ్డి, దండు మహేష్, సాయిలు, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

మోసపూరిత బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి



గన్నారంలో మాట్లాడుతున్న భూపతిరెడ్డి

ఇందల్వాయి: మోసపూరిత బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి భూపతిరెడ్డి అన్నారు. గడప గడపకి కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా గన్నారం గ్రామంలో ఆయన సోమవారం పర్యటించారు. అమలు కానీ హామీలు ఇస్తూ ఒకరిద్దరికి ఇచ్చి వేల మంది పేద, మధ్య తరగతి ప్రజలను బీఆర్‌ఎస్ ప్రభుత్వం మోసం చేస్తోందని విమర్శించారు. పీసీసీ ప్రతినిధి శేఖర్‌గౌడ్, నవీన్ గౌడ్, ముప్ప గంగారెడ్డి, వెంకట్‌రెడ్డి, వాసుబాబు, లారి గంగారెడ్డి, ప్రకాష్, సోమ్లానాయక్, సంతోష్‌రెడ్డి పాల్గొన్నారు.

వీహెచ్‌పీఎస్ వ్యవస్థాపక దినోత్సవం



రుద్రూర్‌లో వీహెచ్‌పీఎస్ జెండా ఆవిష్కరిస్తున్న జాతీయ అధ్యక్షురాలు సుజాత సూర్యవంశి

రుద్రూర్ : రుద్రూర్‌లో వీహెచ్‌పీఎస్ జాతీయ అధ్యక్షురాలు సుజాత సూర్యవంశి ఆధ్వర్యంలో సోమవారం వికలాంగుల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వీహెచ్‌పీఎస్ జెండాను ఆవిష్కరించారు. మండల కార్యాలయాలనికి ర్యాలీగా వెళ్లి డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎంపీడీవో బాల గంగాధర్‌కు అందచేశారు. వీహెచ్‌పీఎస్ జాతీయ అధ్యక్షురాలు సుజాత సూర్యవంశి మాట్లాడుతూ.. దివ్యాంగులకు రూ.ఆరు వేల పింఛన్ ఇవ్వాలని, డబుల్ బెడ్‌రూం ఇళ్ల పంపిణీలో రిజర్వేషన్ ఇవ్వాలని, సబ్సిడీ రుణాలు అందచేయాలని డిమాండ్ చేశారు. జల్లపురం సాయిలు, తోట గణేశ్, గోనె గంగాధర్, పిట్టల సాయిలు, సరవ్వ పాల్గొన్నారు.

నవీపేట: దివ్యాంగుల సమస్యలను పరిష్కరించాలని వీహెచ్‌పీఎస్ జాతీయ అధ్యక్షురాలు సుజాత సూర్యవంశి డిమాండ్ చేశారు. సోమవారం వీహెచ్‌పీఎస్ వ్యవస్థాపక దినోత్సవాన్ని నవీపేటలో నిర్వహించారు. అనంతరం ర్యాలీగా వెళ్లి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్‌కు అందజేశారు. గంగాధర్, బయ్య సతీష్, రాజు పాల్గొన్నారు.

ముప్కాల్‌లో ఈజీఎస్ ప్రజావేదిక



ముప్కాల్‌లో ప్రజావేదిక నిర్వహిస్తున్న డీఆర్‌డీవో

బాల్కొండ : ముప్కాల్ మండలంలో 2021 -22 ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ పథం ద్వారా చేపట్టిన పనులపై సోమవారం మండల పరిషత్ కార్యాలయం వద్ద రెండో విడత ఈజీఎస్ సామాజిక తనిఖీ ప్రజావేదికను నిర్వహించారు. డీఆర్‌డీవో చందర్‌నాయక్ పాల్గొన్నారు. గ్రామాల్లో చేపట్టిన తనిఖీ వివరాలను డీఆర్పీలు చదివి వినిపించారు. హరితహారంలో చనిపోయిన మొక్కల స్థానంలో మళ్లీ నాటకపోవడంపైనే ఎక్కువగా ఫిర్యాదులు వచ్చాయి. పలువురు ఫీల్డ్ అసిస్టెంట్లను మందలించారు. కాగా ఈ వేదికకు ప్రజలు రాలేదు. గ్రామాల్లో దండోరా వేయించలేదని పలువురు ఆరోపించారు. పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు, వీఎస్‌ఏలు మాత్రమే హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సామ పద్మ, జెడ్పీటీసీ బద్దం నర్సవ్వ, ఎంపీడీవో దామోదర్, ఏపీవోలు ఇందిరా, అనిల్ పాల్గొన్నారు.

అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయం



వేల్పూర్‌లో చెక్కులు పంపిణీ చేస్తున్న మంత్రి

వేల్పూర్ : అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ పథకాలు అమలు చేస్తున్నారని మంత్రి ప్రశాంత్‌రెడ్డి అన్నారు. వేల్పూరులో బీసీ కుల వృత్తిదారులకు రూ.లక్ష ఆర్థిక సాయం చెక్కులను ఆయన సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బీసీ కుల వృత్తిదారులకు చేసే ఆర్థిక సహాయం నిరంతరంగా కొనసాగుతుందని, ప్రతి నెల నియోజకవర్గానికి 300 మందికి సాయం అందిస్తామని పేర్కొన్నారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయనటువంటి పనులు పేదల కోసం సీఎం కేసీఆర్ చేస్తున్నారన్నారు. ఎవరూ ఆకలితో అలమటించకూడదని ఆలోచించే గొప్ప వ్యక్తి కేసీఆర్ అన్నారు. బీజేపీ, కాంగ్రెస్ నాయకులకు ఎన్ని మంచి పనులు చేసినా కనబడదని విమర్శించారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా బీడీ కార్మికులకు పింఛన్లు ఇవ్వలేదన్నారు. ఎన్ని కష్టాలు వచ్చిన పెన్షన్ మాత్రం ఠంచన్‌గా ఇస్తున్నామన్నారు. వేల కోట్ల రూపాయలతో ప్రభుత్వ ఆస్పత్రులను కార్పొరేట్‌కు ధీటుగా తయారు చేశామన్నారు.

డిగ్రీ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

నిజామాబాద్‌అర్బన్: గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ రామ్మోహన్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీ మొదటి సంవత్సరం బీఏ, బీకాం, బీబీఏ, బీబీఏ లాజిస్టిక్, బీఎస్సీ కంప్యూటర్ సైన్స్ కోర్సుల్లో అడ్మిషన్ పొందుటకు దోస్త్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవలన్నారు. ఈ కోర్సుల్లో 21 సీట్లు స్పెషల్ డ్రైవ్‌లో దరఖాస్తు చేసుకోవడానికి వీలుందన్నారు.

డిచ్‌పల్లి: డిచ్‌పల్లిలో నూతనంగా మంజూరైన ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు విద్యార్థులు దోస్త్ స్పెషల్ డ్రైవ్ ఫేజ్‌లో రిజిస్ట్రేషన్ చేసుకుని ఆన్‌లైన్‌లో అప్లయ్ చేసుకోవాలని ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ రామ్మోహన్‌రెడ్డి ఒక ప్రకటనలో కోరారు. సోమవారం(ఈ నెల28) నుంచి స్పెషల్ డ్రైవ్ ప్రారంభమైందన్నారు. బీఏ సీబీసీఎస్ (ఇంగ్లిష్ మీడియం), బీకాం (కంప్యూటర్ అప్లికేషన్స్) సీబీసీఎస్ (ఇంగ్లిష్ మీడియం), బీఎస్సీ (లైఫ్ సైన్సెస్) సీబీసీఎస్ (ఇంగ్లిష్ మీడియం), బీఎస్సీ ఫిజికల్ సైన్స్ సీబీసీఎస్ ఇంగ్లిష్ మీడియం కోర్సుల్లో ప్రవేశానికి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. ప్రతి కోర్సులో 60 సీట్లు ఉన్నాయని పేర్కొన్నారు.

కిసాన్ కాంగ్రెస్ సదస్సులో జిల్లా నాయకులు



మోపాల్: తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో జరిగిన రైతు సదస్సుకు కాంగ్రెస్ కిసాన్ జిల్లా అధ్యక్షుడు ముప్ప గంగారెడ్డి ఆధ్వర్యంలో పలువురు నాయకులు హాజరయ్యారు. ముప్ప గంగారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ధరణి రద్దు చేస్తామన్నారు.

హెచ్‌పీ గ్యాస్ వినియోగదారులకు సన్మానం



మోపాల్: హెచ్‌పీ గ్యాస్ 50 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా మండలంలోని ముదక్‌పల్లిలో శ్రీ చక్ర హెచ్‌పీ గ్యాస్ ఆధ్వర్యంలో అత్యధిక రోజులుగా గ్యాస్‌ను వాడుతున్న వినియోగదారులను సురక్షా బంధన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. హెచ్‌పీసీఎల్ సీనియర్ ఏరియా సేల్స్ మేనేజర్ మయక్ శర్మ, గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ ముప్ప సందీప్ వినియోగదారులను సన్మానించి, సురక్షా హోస్, ఆప్రాన్‌ను అందజేశారు.

వృద్ధులకు అన్నదానం

నిజామాబాద్‌రూరల్: లయన్స్ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ సహార ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని శాస్త్రీనగర్ నిర్మల్ భవన్ ఆశ్రమంలో 45 మంది వృద్ధులకు క్లబ్ సభ్యుడు బొబ్బ నర్సింహారావు అన్నదానం చేశారు. జోన్ చైర్మన్ ఉదయ సూర్యభగవాన్, కార్యదర్శి దాసరి వివేకానంద్, నర్సింహారావు, చామకూరి ధనంజయరెడ్డి, గుణ, తదితరులున్నారు.

రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

బాల్కొండ : ఐకేపీ ద్వారా పొందుతున్న సూక్ష్మరుణాలను సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని డీఆర్‌డీవో చందర్‌నాయక్ సూచించారు. సోమవారం ముప్కాల్‌లో సూక్ష్మరుణాల ద్వారా ఏర్పాటు చేసిన చిరు ధాన్యాల దుకాణాన్ని ఆయన ప్రారంభించారు. ఎంపీడీవో దామోదర్, ఏపీఎం ప్రసాద్‌రావు, సీసీలు స్వరూప, ప్రణిత తదితరులు పాల్గొన్నారు.

పంటల నమోదు పూర్తి చేయాలి

బాల్కొండ : పంటల నమోదును వెంటనే పూర్తి చేయాలని మండల వ్యవసాయాధికారి మహేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని చిట్టాపూర్‌లో పంటల నమోదు కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఏఈవోలు తమ పరిధిలో పంటల నమోదును నెలాఖరు వరకు పూర్తి చేయాలన్నారు.

బీఆర్‌ఎస్ పాలన అవినీతిమయం



కాంగ్రెస్ డిక్లరేషన్‌ను వివరిస్తున్న నగేష్‌రెడ్డి

సిరికొండ: రాష్ట్రంలో బీఆర్‌ఎస్ పాలన పూర్తిగా అవినీతిమయంగా మారిందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కాటిపల్లి నగేష్‌రెడ్డి అన్నారు. సిరికొండ, మైలారం, కుర్దుల్‌పేట్, న్యావనంది గ్రామాల్లో గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రూ.500కే సిలిండర్ అందచేస్తామని తెలిపారు. ఇందల్‌వాయి నుంచి సిరికొండ వరకు నాలుగు వరుసల రోడ్డు వేయిస్తామన్నారు. చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు. వివిధ గ్రామాలకు చెందిన పలువురు ఆయన సమక్షంలో పార్టీలో చేరారు. శ్రీనివాస్, రవి, రమేష్, ఆసిఫ్, భూషణ్‌రెడ్డి, నర్సారెడ్డి, నర్సింగ్, రాజేశ్వర్‌గౌడ్, జగన్, సంతోష్‌నాయక్ ఉన్నారు.

బీజేపీ నాయకుల అరెస్ట్



సిరికొండ: కలెక్టరేట్ ముట్టడికి వెళ్లకుండా మండలానికి చెందిన బీజేపీ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. పార్టీ మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి రాజేశ్వర్, బీజేవైఎం మండలాధ్యక్షుడు రంజిత్‌రెడ్డి, బొర్రన్న, సంజీవ్‌రెడ్డి, బాలరాజు, లింబాద్రిని అరెస్ట్ చేశారు.

నియామకం



నిజామాబాద్‌అర్బన్: బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా జిల్లాకు చెందిన హెచ్ రేవంత్ నియామకమయ్యారు. ఈ మేరకు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య నియామక ఉత్తర్వులు అందించారు. రేవంత్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో పదవి కట్టబెట్టిన సంఘం జాతీయ అధ్యక్షుడికి కృతజ్ఞతలు తెలిపారు. బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా వీర్‌కుమార్ నియమితులయ్యారు.

ఆధ్యాత్మికం

ఘనంగా వైదిక యజ్ఞం



నిజామాబాద్‌సిటీ: ఆర్యసమాజ్ ఆధ్వర్యంలో శ్రావణీ వేద సప్తాహ యజ్ఞ మహోత్సవంలో భాగంగా సోమవారం వేదమిత్ర ఆర్య ఆధ్వర్యంలో యజ్ఞం నిర్వహించారు. ప్రణవకుమార్ ఆర్య భజన బృందంతో వైదిక భజనలు ఆలపించారు. ఆర్‌ఎస్ బాబు ఆర్య, ధనాల కోటి వెంకటనర్సయ్య దంపతులు, చౌటి నారాయణ, కొత్తపల్లి శ్రీనివాస్, రాసమల్ల గంగాధర్ పాల్గొన్నారు.

నీలకంఠేశ్వరాలయంలో పూజలు



నిజామాబాద్ సిటీ: నగరంలోని నీలకంఠేశ్వర ఆలయంలో శ్రావణ సోమవారం సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు.

ఆర్మీ జవాన్‌కు నివాళి



ఇందల్వాయి: మండలంలోని చంద్రాయన్‌పల్లి గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ చెవుల ప్రశాంత్ మృతికి సంతాపం తెలుపుతూ గ్రామస్తులు సోమవారం సాయంత్రం గ్రామంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ప్రశాంత్ జీవితం యువతకు స్ఫూర్తిదాయకమని సర్పంచ్ లలితదాసు, ఎంపీపీ రమేష్ నాయక్ అన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	60,850	వెండి (కిలో)	77,500
22 క్యారెట్స్	56,101	- నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్స్‌డ్	180
		లైవ్	160
స్కిన్‌లెస్	240	మటన్	750

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	15	30	గాజరుగడ్డ	40	60
బెండకాయ	20	40	పచ్చిమిర్చి	30	50
బీరకాయ	30	50	దోసకాయ	15	30
దొండకాయ	25	40	ఆలుగడ్డ	20	40
జిల్లెనుకాయ	50	70	గోబిగడ్డ	18	30
కాకరకాయ	30	50	గోబిపువ్వు	20	40
వంకాయ	40	60	బీట్‌రూట్	35	50
పాలకూర	30	50	కరివేపాకు	40	60
మెంతికూర	40	60	చామగడ్డ	30	50
కొత్తిమీర	10	20	గోరుచిక్కుడు	40	60
పుదీనా	40	60	చిక్కుడుకాయ	30	50
క్యాప్సికం	50	70			

- సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

- స్క్రీన్-1 జైలర్(తెలుగు) 10.20, 10.30(రాత్రి)
  - గాండివధారి అర్జున(తెలుగు)-1.30,7.30
  - బాయ్స్ హాస్టల్(తెలుగు)-4.30
- స్క్రీన్-2 బాయ్స్ హాస్టల్(తెలుగు)-10.15
  - జైలర్(తెలుగు)-1.05,4.25,7.35
  - గాదర్-2(హిందీ)- 10.45
- స్క్రీన్-3 బెదురులంక(తెలుగు)-10.40,4.30
  - బాయ్స్ హాస్టల్(తెలుగు)-1.40,7.20,10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

- స్క్రీన్-1 కోక్(తెలుగు)- 12.10
  - గాండివధారి అర్జున(తెలుగు)-3.40,10.10
  - జైలర్(తెలుగు)-6.45
- స్క్రీన్-2 జైలర్(తెలుగు)- 12.00 10.00
  - గాదర్-2(హిందీ)-3.25
  - డ్రీమ్‌గర్ల్(హిందీ)-7.00
- స్క్రీన్-3 గాండీవధారి అర్జున(తెలుగు)-9.50
  - డ్రీమ్ గర్ల్-2(హిందీ)-12.50
  - కోక్(తెలుగు)-3.50, 10.20
- స్క్రీన్-4 డ్రీమ్ గర్ల్-2(హిందీ)-12.00,10.30
  - బాయ్స్ హాస్టల్(తెలుగు)- 1.25
  - అఖల(హిందీ)-4.30
  - బెదురులంక-2012(తెలుగు)- 7.20
  - బెదురులంక-2012(తెలుగు)-1.20 7.20

- దేవి గాండివధారి అర్జున(తెలుగు)
- నటరాజ్ బెదురులంక(తెలుగు)
- లలితామహల్ కింగ్ ఆఫ్ కొత్త(తెలుగు)
- విజయ్ జైలర్(తెలుగు)